క్లుప్తంగా

కరాటే విద్యార్థులకు సన్మానం



పెబ్బేరు: కేరళలోని త్రివేంద్రంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న సౌత్ ఇండియన్ షిప్ కియో కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం మేఘారెడ్డి సన్మానించారు. పట్టణానికి చెందిన సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన త్రింకిల్, భీష్మ, చందన, మనోజ్ఞ వనపర్తి జిల్లా నుంచి ఎంపిక కావడంతో వారికి రవాణా ఖర్చుల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్‌గౌడ్, గంధం రాజు, రంజిత్‌కుమార్, కేబఓ ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌నబీ, క్లబ్ ఫౌండర్, జిల్లా ట్రెజరర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వార్డెన్‌కు..



కొత్తకోట: పట్టణ కేంద్రానికి చెందిన మదనాపురం ఎస్సీ బాలుర పాఠశాల వార్డెన్ బెనర్జీకి ఆగస్టు 15న ఉత్తమ వార్డెన్‌గా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌పవార్, మంత్రి నిరంజన్‌రెడ్డి అవార్డును అందజేశారు. బుధవారం స్థానిక నాయకులు బెనర్జీని శాలువాలతో సత్కరించారు. రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బోయేజ్, ప్రసాద్, నాగరాజు, సాయి, ప్రభాకర్, జపన్య తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కిట్టు అందజేత



మదనాపురం: స్థానిక పీహెచ్‌సీలో సాధారణ కాన్పు అయిన మహిళకు డాక్టర్ సాయినాథ్ రెడ్డి కేసీఆర్ కిట్టు అందజేశారు. అనంతరం మండలానికి చెందిన 15 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు దాత భానుప్రకాష్ గుప్త సహకారంతో పోషకాహార కిట్లను డాక్టర్ సాయినాథ్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పరిమళ, స్థానిక వైద్యాధికారి డా భవాని, సూపర్‌వైజర్ ప్రమీల, ఆరోగ్య సిబ్బంది సురేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



కొత్తకోట రూరల్: మండలంలోని సంకిరెడ్డిపల్లికి జాతీయ రహదారి 44 నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.40కోట్లు మంజూరు కావడంతో డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రంగారెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నగేష్, జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం



వీపనగండ్ల: మండలంలోని పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎద్దుల సురేందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నర్సింహ, భాస్కర్‌రెడ్డి, కోటీశ్వర్‌రెడ్డి, తిరుపతయ్య, గాలెన్న, చిన్నరాములు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం



పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని రాజనగరం శివారులో ఉన్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి వనపర్తి పట్టణ బీజేపీ అధ్యక్షుడు బచ్చు రాము రూ.25 వేల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీకి అందజేశారు. వనపర్తి పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బచ్చు రాము, బి.కృష్ణతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నగేష్, ముత్తు స్వామి, వెంకన్నగౌడ్, శ్రీశైలం, సీతారాములు, చిత్తాది ప్రభాకర్ , వెంకటేష్, రాఘవేందర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మౌనిక, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్
- మిషన్ భగీరథ అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ గుంత మౌనిక

కొత్తకోట రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో ఎంపీపీ గుంత మౌనిక అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. గ్రామాల్లో కరెంట్ సమస్యలు లేకుండా చూడాలని సభ్యులు కోరగా.. ఇబ్బందులు తొలగిస్తామని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు లీకేజీకి మరమ్మతు చేపట్టడం లేదని, ఇంటింటికీ తాగునీరు అందడం లేదని, సమస్యను భగీరథ అధికారులకు తెలియజేసినా స్పందించడం లేదని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. అనుబంధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి రేషన్ బియ్యం తీసుకురావడానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అక్కడ కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై తహసీల్దార్ బాల్‌రెడ్డి స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారులకు వివరించి కొత్త రేషన్ షాపులు మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు.

వాణిజ్య పంటలపై అవగాహన

వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రాగన్‌ఫ్రూట్ తోటలు పెట్టే విధంగా రైతులను ప్రోత్సహించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఎంపీడీఓ సూచించారు. మండలంలో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణాల పనులు వెంటనే ప్రారంభించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్ సభ్యులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని, ఆయిల్‌బాల్స్ 50 నుంచి 100 వరకు ఉంచాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేసేందుకు కావాల్సిన మెటీరియల్ పంచాయతీల్లో నిరంతరం అందుబాటులో ఉంచుకోవాలని ఎంపీఓ రవింద్రబాబు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ భీసం చెన్నకేశవ రెడ్డి, ఎంపీడీఓ కృష్ణయ్య, వైస్ ఎంపీపీ వడ్డె శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు అల్లబాష, ఏపీఓ రాములు, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్లు శ్రీనివాసులు, హసీన తదితరులు ఉన్నారు.

భార్యకు బదులుగా భర్త



పామాపురం సర్పంచ్ శారదకు బదులుగా సభకు హాజరైన భర్త లక్ష్మీరెడ్డి

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గుంత మౌనిక అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు హాజరయ్యారు. ఈ సమావేశానికి గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు హాజరు కావాల్సి ఉండగా, పామాపురం సర్పంచ్ శారద బదులుగా భర్త లక్ష్మీరెడ్డి హాజరయ్యారు. గతంలోనూ భార్యలకు బదులుగా భర్తలు వచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని ఎంపీపీ చెప్పినా వినిపించుకోకుండా భార్యలకు బదులుగా భర్తలు సమావేశానికి హాజరవుతున్నారు. మండలంలో మహిళా సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న మహిళల స్థానంలో వారి భర్తలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరవుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పార్టీలు మారే చరిత్ర 'జూపల్లి'ది



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

పాన్‌గల్: ముందు నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ది పార్టీలు మారే చరిత్ర అని, పదవిలో ఉంటే ఒక మాట, పదవులు లేకుంటే మరోలా మాట్లాడటం జూపల్లి నైజం అని బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయక్, గంగపుత్ర సంఘం జిల్లా నాయకుడు మన్నెం మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో పదవిలో ఉన్న సమయంలో పలువురిపై అక్రమ కేసులు పెట్టించారని, తెలంగాణ ఉద్యమంలో పలువురిపై లాఠీచార్జ్ చేయించిన ఘనత జూపల్లి కే దక్కిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, ఆయనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు సమావేశంలో సింగిల్‌విండో డైరెక్టర్లు బాలరాజు, సాయిప్రసాద్‌గౌడు, తిరుపతయ్యానాయుడు, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలను చెల్లించాలి



మాట్లాడుతున్న శ్యాంసుందర్

అమరచింత: ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు క్రమం తప్పకుండా ప్రతి నెల కాస్మోటిక్ చార్జీలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఈ శ్యాంసుందర్ కోరారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తి ప్రహరీ ఉన్నందున రాత్రి వేళల్లో విష పురుగులు సంచరిస్తున్నాయని, దీంతో విద్యార్థులు నిత్యం భయంతో గడుపుతున్న పరిస్థితులు దాపరించాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు కళ్ల కలక వస్తుందని, వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు చేయించాలని కోరారు. నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో అరుణ్ కుమార్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల విచారణ

అమరచింత: గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తి స్థాయిలో సేకరించేందుకు మున్సిపాలిటీ అధికారులు పట్టణంలో బుధవారం విచారణ చేపట్టారు. పట్టణంలోని నాల్గో, రెండో వార్డు కౌన్సిలర్లతో కలిసి వార్డు ఆఫీసర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి దరకాస్తులను పరిశీలించామని కమిషనర్ మహమ్మద్ ఖాజా తెలిపారు. పట్టణంలోని గృహలక్ష్మి కోసం 800 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సింధు, వార్డు ఆఫీసర్లు మునిస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తుల వివరాలను క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ వివరాల సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేమద్దులలో నిర్వహించే ఇంటింటి సర్వేను ఎంపీడీఓ పరిశీలించారు.

ధర్నాను జయప్రదం చేయండి

ఆత్మకూర్: ఉపాధ్యాయ, ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతు ఈనెల 19న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో విష్ణు, శశి, విజయభాస్కర్‌రెడ్డి, వగ్గు ఉమాశంకర్, కొండాపురం శ్రీనివాసులు, సుదర్శన్, వెంకటేశ్వర్‌రెడ్డి, అనురాధ, రమేష్, శంకర్, భాస్కర్, నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల విడుదల

వీపనగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లో దుర్భర పరిస్థితుల్లో కాలం వెల్లదీస్తున్న ఆరెకటికలు సమిష్టిగా ఉద్యమిస్తేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ఆరెకటికె అభివృద్ధి సంఘం ఉపాధ్యక్షుడు పాలెం రమేష్‌జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నాజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల ఆరెకటికె సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఆరెకటికెల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా నిరాశే ఎదురైందని వాపోయారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 18వ తేదీన ఇందిరా పార్కు వద్ద ఏర్పాటు చేసే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శివాజీ, రఘు, శ్రీనివాసరావు, శంకర్‌జీ, బాలాజీ, వెంకటేశ్వర్, హరికృష్ణ, వెంకట్రావు, యాదగిరి పాల్గొన్నారు.

వనపర్తి టౌన్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఈనెల 20న ఉదయం 10గంటలకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను బుధవారం టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విడుదల చేశారు. కార్యక్రమంలో గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, ఖాదర్ పాష, దేవన్న నాయుడు, విభూది ఈశ్వర్, చిన్నరాములు, పరమేశ్వరచారి, మురళీధర్ చారి, గంగాధర్, సత్యం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

పెబ్బేరు రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా రెండో ఏఎన్‌ఎంలు బుధవారం నుంచి సమ్మెలోకి వెళ్లిన సందర్భంగా.. వనపర్తి జిల్లాకు చెందిన రెండో ఏఎన్‌ఎంల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం వారు జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణలో దీక్షకు కూర్చున్నారు. సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, శ్రీరామ్, ఏఎన్‌ఎంలు మహేశ్వరి, సబిత, విజయలక్ష్మి, రాధిక, పద్మ, లక్ష్మి, సుమిత్ర, కృష్ణవేణి, పార్వతి, శ్రీదేవి, శారద, లావణ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



చిమనగుంటపల్లి గుండ్ల నరసింహాస్వామి ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న భక్తులు

అమరచింత: అమావాస్యను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగల్‌కడ్మూర్‌లోని దేవేంద్రస్వామి మఠంలో పూజలు చేసి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. చంద్రగఢ్ కోటపై వెలసిన శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానంతో పాటు పూజలు చేపట్టారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని వీరన్న గుట్టపై వెలిసిన భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం వద్ద బుధవారం దాత వెంకటాంపల్లికి చెందిన మోడల పురుషోత్తం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి గుట్టపై ఉన్న ఆలయంలో స్వామివారికి అభిషేకం తదితర ప్రత్యేక పూజలు చేశారు.

పెబ్బేరు రూరల్: అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి మండలంలోని అచ్యుతాపురం పంచముఖి ఆంజనేయస్వామి ఆలయం, వనపర్తి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గల లక్ష్మీగణపతి ఆలయంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దాతలు దాచ లక్ష్మయ్య దంపతులు, వేముల చంద్రకళ వెంకటేశ్వర్లు దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

చిమనగుంటపల్లిలో..

వనపర్తి మండలంలోని చిమనగుంటపల్లి శివారులో వెలసిన గుండ్ల నరసింహాస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి విగ్రహానికి పల్లకీ సేవ నిర్వహించారు. వనపర్తి పట్టణానికి చెందిన రాముని చంద్రుడు దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీరంగాపురంలో..

శ్రీరంగాపురంలో మండల కేంద్రంలోని ఆది బస్వన్న ఆలయం వద్ద బుధవారం ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలను అందించారు.



ఖిల్లాఘనపురంలో..



వనపర్తి లక్ష్మీ గణపతి ఆలయంలో..



నాగల్‌కడ్మూర్‌లో దేవేంద్ర చార్యుల మఠంలో..

కాల్వ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



మాట్లాడుతున్న కేఎల్‌ఐ డీఈ వెంకటరమణమ్మ

గోపాల్‌పేట: రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పర్యటనలో భాగంగా చాకల్‌పల్లికి వెళ్లగా రైతులు తమకు సాగు నీటి కోసం మైనర్ కాల్వ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి కాల్వ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేఎల్‌ఐ అధికారులకు సూచించడంతో కేఎల్‌ఐ డీఈ వెంకటరమణమ్మ మండలంలోని చాకల్‌పల్లి శివారులో కాల్వ తీసేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ స్థలాన్ని ప్రాథమికంగా పరిశీలించామని, కాల్వ పనులు ప్రారంభించి రైతులకు నీరు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే స్పందించిన మంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


కేజీబీవీ పాఠశాలలో వసతులు కల్పించాలి



కేజీబీవీ పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

వీపనగండ్ల: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ కతలప్ప బుధవారం పరిశీలించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం పాఠశాలలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలపై అవసరమైన నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు వారు తెలిపారు. పాఠశాలలో ప్రధానంగా మరుగుదొడ్లు, ఫిల్టర్ వాటర్ సమస్య, పరిశుభ్రతకు సంబంధించిన పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని, వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎస్ఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

వేసిన మూడు గంటలకే సీసీరోడ్డుకు పగుళ్లు



రోడ్డు వేసిన మూడు గంటలకే సీసీరోడ్డుకు ఏర్పడిన పగుళ్లు

గోపాల్‌పేట: సీసీరోడ్డు వేసిన మూడు గంటల్లోనే పగుళ్లు వచ్చిన ఘటన రేవల్లి మండలంలోని కొత్త బండరావిపాకులలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కొత్త బండరావిపాకులలో వారం రోజులుగా సీసీరోడ్లు వేస్తున్నారు. బుధవారం గ్రామంలో సుమారు వందమీటర్లు సీసీ వేశారు. వేసిన మూడు గంటల్లోనే సీసీకి పగుళ్లు రావడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. ప్రభుత్వం, మంత్రి నిరంజన్‌రెడ్డి చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి సీసీరోడ్లు నాణ్యతగా నిర్మించాలని సూచిస్తే కాంట్రాక్టర్లు నిబంధనలకు పాతరేస్తున్నారని బీఎస్పీ నాయకులు దుయ్యబట్టారు. సీసీ రోడ్డు ఎక్కువ రోజులు మన్నిక రావాలంటే అధికారులు దగ్గర ఉండి రోడ్లు వేయించాలని వారు డిమాండ్ చేశారు.

పశువుల దవఖానాలో అంగన్‌వాడీ..

బండరావిపాకులలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండేవి. కొత్త బండరావిపాకులలో ఒక అంగన్‌వాడీ కేంద్రం మాత్రమే పూర్తి అయింది. ఇంకో భవన నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో అంగన్‌వాడీకి వచ్చే చిన్నారులు చదువుకునేందుకు స్థలం లేకపోవడంతో వెటర్నరీ ఆస్పత్రి కోసం నిర్మించిన భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వేగంగా అంగన్‌వాడీ కేంద్రం పూర్తి చేసి పిల్లలకు పాఠాలు బోధించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన నరేష్‌యాదవ్ 108 వాహనానికి పైలట్‌గా విధులు నిర్వహిస్తూనే.. రక్తదానం శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం యువకులతో కలసి నేస్తం ఫౌండేషన్ స్థాపించారు. తొలిరోజే గ్రామానికి చెందిన యువకులు చెర్రి నాగరాజు, జయరాం, బాలు, రామ్ కుమార్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి వనపర్తి జిల్లా బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేశారు. కార్యక్రమంలో ల్యాబ్‌టెక్నీషియన్ వహీద్, రమేష్, లక్ష్మి జీన్నారు.

అభివృద్ధిని విస్మరిస్తే గుణపాఠం తప్పదు

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి పార్టీలు మారుతున్న నాయకులకు వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డా.పగిడాల శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో గడప, గడపకు టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి గెలిచిన నాయకులు తమ స్వార్థం కోసం పార్టీలు మారుతూ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఒక్కసారి టీడీపీ తరఫున బీసీ అభ్యర్థిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాడాలన్నారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, సుధాకర్, ఆనంద్, ఆశయ్య, రామస్వామి, చంద్రయ్య, సత్యానారాయణ, కృష్ణ, జగదీష్‌గౌడు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మత బోధన

వనపర్తి టౌన్: విద్యార్థులు ఇంటి వద్ద ఉండి తమ కష్టాలను చూస్తూ సరిగ్గా చదవలేరని వారిని హాస్టళ్లలో ఉంచి చదివిస్తుంటే విద్యార్థులకు ఇతర మత బోధనలు చేసి వారిని మారుస్తున్నారని హిందూ వాహిని పాలమూర్ విభాగ్ కన్వీనర్ అభిలాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డలో వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల కమ్యూనిటీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు బలవంతంగా మత బోధన చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేసి అలాంటి హాస్టల్స్‌పై చర్యలు తీసుకోవాలని బుధవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నుషితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అరవింద్, నరేష్, హర్ష, నంద, శరత్, చరణ్, వినయ్, యువరాజ్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోపాల్‌పేట: మండల కేంద్రంలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. బుధవారం సంత కావడంతో మార్కెట్‌లోని వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విషయం గోపాల్‌పేట విద్యుత్ శాఖ ఏఈ హర్షవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా గోపాల్‌పేట, తాడిపర్తి శివార్లలో 33 కేవీ కరెంట్ లైన్‌లో సమస్య తలెత్తిందన్నారు. దానిని సరిచేసి సాయంత్రం మూడున్నర తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించాక బస్టాండు సమీపంలో సింగిల్‌విండో పక్కన ఉన్న 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్‌లోడ్‌తో పేలిపోయిందన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను వనపర్తికి తరలించి మరోటి తీసుకువచ్చి అమర్చడానికి రాత్రి ఎనిమిది గంటలు అయిందని ఏఈ వివరించారు.

నలుగురిపై కేసు నమోదు

పెబ్బేరు రూరల్: రేకుల ఇంటి కూల్చివేత కేసులో బాధితుడి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగన్న తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి పట్టణంలో టీచర్స్ కాలనీకి చెందిన కురుమూర్తి శ్రీనివాసపురం శివారులో సర్వేనెం 196/ఆ లోని ప్లాట్ నంబర్ 68లో మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ప్రహరీ, రేకుల రూం, సంపు నిర్మించాడు. ఆ నిర్మాణాన్ని ఈ నెల 14వ తేదీ రాత్రి వనపర్తిలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన శ్రీనివాసులు, రాంబాబు, శివ, విజయ్ కూల్చి వేశారని తెలిపారు. బాధితుడు జి.కురుమూర్తి ఫిర్యాదు మేరకు బుధవారం నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగన్న పేర్కొన్నారు.

మోసాలను వివరిస్తాం

ఖిల్లాఘనపురం: కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు చేస్తున్న మోసాలను గ్రామాల్లో వివరిస్తామని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు షాపురంలో గ్రామంలో పర్యటించి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో చేస్తున్న మోసాలను వివరించారు.